# వారసత్వం



జంధ్యం వెంకటేష్ బాబు

# వారసత్వం

## జంధ్యం వెంకటేష్ బాబు


## శ్రీనందన్ బుక్ హౌస్

**షాపు నెం. 54/1, హెచ్.ఐ.జి. - II, బ్లాక్ - 12**

**మెయిన్‌రోడ్, బాగ్‌లింగంపల్లి, హైదరాబాదు - 500 044**

# వారసత్వం

(కథా సంపుటి)

**జంధ్యం వెంకటేష్ బాబు**
**93475 11839**

ప్రథమ ముద్రణ: మే 2016

ముఖచిత్రం:జె.వి

డిజైన్

**ధరణి గ్రాఫిక్స్**

డి.టి.పి.

**ప్రసాద్,సుభాషిణి,ప్రసన్న**

**ప్రతులకు: అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు**

ప్రింటింగ్

జె.వి.ప్రింటర్స్

బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్

వెల: రూ॥ **60.00**

# కథా సూచిక

పుట సంఖ్య


1. **ఆ కుర్రాడి స్నేహితుడు** **5**

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక 07.08.1996 సంచికలో ప్రచురితం.

**2. శత్రువు** **11**

ఈనాడు ఆదివారం 25.12.1994 సంచికలో ప్రచురితం.

**3. ప్రయాణం** **19**

విపుల మాసపత్రికలో ప్రచురితం.

**4. వారసత్వం** **27**

స్వాతి మాపపత్రికలో ప్రచురితం.

**5పసిమనసు** **34**

విపుల మాసపత్రికలో ప్రచురితం

**6. రెక్కల గుర్రమెక్కి** **40**

విపుల మాసపత్రికలో ప్రచురితం.

**6మరో కోణం** **46**

ఆంధ్రభూమి మాసపత్రిక ఫిబ్రవరి 1998 సంచికలో ప్రచురితం.

**7. మనిషి చాటు మమత** **53**

స్వాతి సచిత్ర మాస పత్రికలో ప్రచురితం.

**8. ఓ అమ్మ కథ** **60**

స్వాతి సచిత్ర మాస పత్రికలో ప్రచురితం.

**9. ఒకే గూటి శత్రువులు** **67**

స్వాతి సచిత్ర మాస పత్రికలో ప్రచురితం.

**10 ముందడుగు** **74**

ఆంధ్ర భూమి దినపత్రికలో ప్రచురితం

**11.తెలుసుకొనవే యువతీ!** **78**

ఆంధ్రభూమి దినపత్రికలో ప్రచురితం.

**12.ఆక్స్‌ఫర్డ్ అబ్బాయి** **82**

ఆంధ్రప్రభ వార పత్రికలో ప్రచురితం.

**13.అదిగో అల్లదిగో ఆరోగ్యం** **89**

స్వాతి సచిత్ర మాస పత్రికలో ప్రచురితం.

**14.లేత మనసులు** **97**

స్వాతి సచిత్ర మాస పత్రికలో ప్రచురితం.

**15.ప్రకృతి నవ్వింది** **103**

ఆంధ్రప్రభ వార పత్రికలో ప్రచురితం

**16. హీరోయిన్ కొడుకు** **111**

ఆంధ్రప్రభ వార పత్రికలో ప్రచురితం

**17.దూరం దూరం ఎంతెంత దూరం** **115**

ఆంధ్రభూమి దినపత్రికలో ప్రచురితం.

**18. అమ్మా! నాన్న తిరిగి రాడా?** **121**

స్వాతి సచిత్ర మాస పత్రికలో ప్రచురితం.

# ఆ కుర్రాడి స్నేహితుడు

కారు ఏసిపి పురుషోత్తమరావు ఇంటి ముందు ఆగింది.

కారాగిన శబ్దానికి మిసెస్ పురుషోత్తమరావు తొంగి చూసి,లోపలికెళ్ళింది.

నేను గేటు తీసుకుని లోపలికి వెడుతుండగా పురుషోత్తమరావు ఎదురొచ్చాడు."హల్లో ప్రసాదరావుజీ!కమాన్..కమాన్."

ఆయన యూనిఫామ్ చూసి అడిగాను."ఆఫీసుకు బయలుదేరినట్టున్నారు"

"పి.యమ్.వస్తున్నారుగా! సెక్యూరిటీ విషయమై డి.ఐ.జి.తో మీటింగ్ ఉంది"

లోపలికెళ్ళి కుర్చీలో కూర్చుంటూ వుంటే మిసెస్ పురుషోత్తమరావు "నమస్కారమండీ అన్నయ్యగారు!"చేతులు జోడించింది.

పలకరింపులు, పరస్పర క్షేమ సమాచారాలు అయ్యాక వచ్చిన విషయం చెప్పాను. "జర్నలిస్ట్ కాలనీలో సొంత ఇల్లు కట్టుకోబోతున్నాను. రేపే భూమి పూజ.మీరిద్దరూ తప్పక రావాలి."ఆహ్వానాన్ని అందించాను.

"తప్పకుండా వస్తాం" చెప్పారాయన.

మరికాసేపు మాట్లాడాక "వస్తాను" అంటూ పైకి లేచాను.

బయటకు వస్తుంటే వారిద్దరూ నా వెంటే గేటు వరకూ వచ్చారు. గేటు తీస్తుండగా వీధిలో నుండి వస్తూ కనిపించాడు ఇరవైయేళ్ళ కుర్రాడు. ఎప్పుడో ఒకసారి చూసాను. పురుషోత్తమరావుగారి అబ్బాయి అని తెలుసు గాని, ఏం చేస్తుంటాడో మాత్రం తెలియదు. బహుశా ఇంకా స్టూడెంటేనేమో అనుకుంటున్నాను.

పలకరింపుగా నవ్వాను. బదులుగా నవ్వాడో లేదో తెలియదు.పెదాలు మాత్రం వెడల్పు చేసాడు. దాన్నే నవ్వంటారేమో నేను చెప్పలేను.

కారు డోర్ తెరిచి బ్యాక్‌సీట్లో కూర్చున్నాక ఆ ముగ్గుర్నీ చూస్తూ చేయి ఊపాను "బై"

డ్రైవర్ వీరాస్వామి కారు ముందుకు పోనిచ్చాడు.

వీధి మలుపు తిరుగుతుండగా, వ్యూమిర్రర్‌లోనుండి నా వైపు చూస్తూ వీరాస్వామి

నన్నడిగాడు"అయ్యగారూ!ఆ కుర్రాడిని చూసారా?"

"ఏ కుర్రాడు?"

"ఇప్పుడు మీకు ఎదురుపడ్డాడే........పురుషోత్తమరావుగారి అబ్బాయి"

"ఆ....చూశాను.." అన్నాక "...ఏం?" అడిగాను.

"ధర్మం కడుపున అధర్మం పుట్టిందయ్యా.....ఆ సారు పోలీసాఫీసర్‌గా ఎంత మంచి పేరు సంపాదించారో, ఆయన బిడ్డగా ఈ కుర్రాడు అంత చెడ్డ పేరు ఆయనకు తెచ్చి పెడుతున్నాడు."

ఉలిక్కిపడ్డాను."అంటే?"అడిగాను అనుమానంగా.

"ఈ మధ్యనే కదా ఈ కుర్రాడు ఓ అమ్మాయిని రేప్ చేసింది."

ఒక్కసారిగా సీట్లో ముందుకు వాలాను."నువ్వు.....నువ్వనేది ఈ కుర్రాడి గురించే నా"నమ్మలేకపోతున్నాను.

"అవునయ్యా"

"ఈ కురాడ్రు నీకు తెలుసా?"

"తెలుసా..... అంటే...రేప్ చేయబడ్డ అమ్మాయిది మా కాలనీయే. పెద్దగా డబ్బున్నో ళ్ళు కాకపోయినా అమ్మాయి చాలా అందంగా వుంటుంది. అందమైన అమ్మాయి కదా కాలేజీలో చాలామంది కుర్రాళ్ళు వెంట పడ్డారంట.ఇంతలో ఎలా పడిందో తెలియదుగాని ఈ కుర్రాడితో ప్రేమలో పడిందట....."

"ప్రేమించిన అమ్మాయిని రేప్ చేయడమేమిటి?" మధ్యలోనే కట్‌చేస్తూ అడిగాను.

"అదేకదయ్యా దుర్మార్గం! ఎంత నీచుడు కాకపోతే అంత పాపిష్టి పని చేస్తాడు. ఆ అమ్మాయి తరుపువాళ్ళు గొడవచెయ్యాలనుకున్నారు. కానీ ఈయన పోలీసు ఆఫీసరు కదా! భయపడ్డారు.ఈయన చేతిలో అధికారం ఉంది కాబట్టి కేసు బయటకు రాకుండా మాఫీ చేసేసాడు......." అని ఆగి ఆరుక్షణాల తర్వాత అన్నాడు. "ఈ విషయం మీకు తెలిసి ఉం టుందనుకున్నానయ్యా!"

ఆ మాటలో కొంత శ్లేష ఉంది. అవును మరి పత్రికా సంపాదకుణ్ణి. వార్తా ప్రపంచంలో బ్రతుకుతున్న వాడిని! ఈ వార్త తెలుసుకుని ఉండాలి. కాని నిజంగా నాకు తెలియదు. అప్పుడే తెలిసి వుంటే నా వృత్తికి ద్రోహం చేసి వుండేవాడిని కాను.

పురుషోత్తమరావు నాకు మెక్లిన్స్ క్లబ్‌లో పరిచయం. నా చిన్ననాటి స్నేహితుడు మోహన్‌రెడ్డి పరిచయం చేసాడు. మెల్లగా ఫ్రెండ్స్ అయ్యాం. అయినా ఏదో క్లబ్‌లో కలుసుకుని ఇతర వ్యవహారాలు మాట్లాడుకోవడమే తప్ప ఒకరి పర్సనల్ విషయాలు మరొకరికి తెలియవు.

కారు ముందుకు పోతోంది. మనసు మాత్రం ఎటెటో పరిగెడుతోంది. ఎందుకనో తెలియదు. ఆ కుర్రాడిని చూస్తే అంత దుర్మార్గుడనిపించలేదు. అప్పుడప్పుడే జీవిత రంగస్థలం

మీదకొస్తూ మాటలు మర్చిపోయినన నటుడిలా కనిపించాడు. అలాంటి ఆ కుర్రాడు ఓ అమ్మాయి జీవితాన్ని నాశనం చేసాడంటే ఊహూ! నమ్మబుద్ధి కావడం లేదు.

కారు మోహన్‌రెడ్డి ఇంటిముందు ఆగింది.

గేటు తీసుకుని లోపలికి నడవబోతూ అటు చూసాను. నేనెప్పుడు ఆ ఇంటికి వచ్చినా కనిపించే దృశ్యమే అది. ముందున్న లాన్‌లో కూర్చుని నవ్వుకుంటున్న లింగారెడ్డి, రాజారెడ్డి కనిపించారు. తాతా మనుమడు ఎప్పుడూ కులాసాగా కబుర్లు చెప్పుకుంటూనే వుంటారు.

"నమస్తే అంకుల్!" నన్ను చూసి పైకి లేస్తూ అన్నాడు రాజారెడ్డి.

"బాగున్నావా రాజా!"

అప్పుడే మోహన్‌రెడ్డి బయటకు వస్తూ నన్ను చూసి "హాయ్ ప్రసాద్! రావోయ్ ..రా!" అంటూ లాన్ వైపు నడిచాడు.

మేము వారిద్దరి పక్కనే కూర్చున్నాము.

"ఏమిటి విశేషం"

వచ్చిన విషయం వాడికి చెప్పాను.

"జర్నలిస్ట్‌ల పని మేలోయ్ గవర్నమెంట్ వాళ్ళు తక్కువరేటుకిచ్చే స్థలాల్లో ఇళ్ళు కట్టుకుంటున్నారు. మా లెక్చరర్ ఉన్నారు దేనికి? మావాళ్ళు కూడా లెక్చరర్స్ కాలనీ అంటూ ఒకటి ఏర్పాటు చేసుకోవచ్చుగా."

నేను నవ్వి ఊరుకున్నాను.

మేమేదో లోకాభిరామాయణం మాట్లాడుకుంటుంటే, తాతగారితోపాటు మనుమడూ కాసేపు కూర్చున్నాడు. ఐదునిముషాల తర్వాత లేచి "డాడీ! నేను శంకర్ దగ్గరకెళ్తున్నాను" అన్నాడు.

"వెళ్ళిరా.." అన్నాడు మోహన్‌రెడ్డి. అతడు నాలుగడుగులేసాక "..రాజా.." పిలిచాడు.

రాజారెడ్డి వెనక్కు తిరిగి చూసాడు.

"....పురుషోత్తమరావు అంకుల్‌కి కానిస్టేబుల్ సెలక్షన్స్‌లో ఓ కుర్రాడి గురించి చెప్పాను. అది కాస్త గుర్తు చేసానని చెప్పు"

"అలాగే"

రాజారెడ్డి వెళ్ళిపోయిన పదినిముషాలకు లింగారెడ్డి కూడా లోపలికెళ్ళిపోయాడు. అప్పటివరకూ అడగలేక సతమతమవుతున్న నేను ఇక ఆగలేక అడిగేశాడు. "మనవాడికి ఆ శంకర్‌లో స్నేహముందా?"

"స్నేహమా? వాళ్ళిద్దరూ క్లోజ్‌ఫ్రెండ్స్. మనిద్దరిలాగే!"

శంకర్ ఓ రేపిస్ట్ అన్న విషయం మా వాడికి తెలుసో లేదో తెలుసుకోవాలనుకున్నాను

గానీ, అంతకన్నా ముందు రాజాకు ఓ సలహా ఇవ్వాలనిపించింది.

అక్కడ్నుంచి వచ్చేసాను.

✡ ✡ ✡

"శంకర్ ఓ అమ్మాయిని రేప్ చేశాడన్న విషయం నీకు తెలుసా?"

"తెలుసు"

ఆ జవాబు నేనూహించిందే అయినా,సూటిగా రాజారెడ్డి ముఖంలోకి చూశాను. నేనూహించినట్టు రాజారెడ్డి తప్పుచేసినవాడిలా తలదించుకోలేదు. నిర్మలంగా నా కళ్ళలోకి చూస్తున్నాడు. వాస్తవం చెప్పాలంటే నేనే తడబడాల్సి వచ్చింది.

ఆఫీస్ బాయ్ కాఫీ తెచ్చిపెట్టి వెళ్ళిపోయాడు.

"తీసుకో"

రాజారెడ్డి కాఫీ కప్పు అందుకున్నాడు. నేను రాస్తున్న సంపాదకీయమ్ ప్రక్కన పెట్టాను.

"రాజా ! నువ్వు నా క్లోజ్ ఫ్రెండ్‌కి కొడుకువి. నాకూ బిడ్డతో సమానం. నిన్ను మందలించే హక్కు నాకుందనే అనుకుంటున్నాను. అందుకే పిలిపించాను...." క్షణమాగి చెప్పాను"...చెడు స్నేహాలవల్ల మనిషి చెడిపోయే అవకాశముంది. నీలాంటి మంచికుర్రాడు శంకర్ లాంటి వాడితో స్నేహం చేసి పాడవడం నేనొప్పుకోలేను".

రాజారెడ్డి కొద్ది క్షణాలు మౌనంగా ఉండిపోయాడు. ఆలోచిస్తున్నాడనుకున్నాను. చాలాసేపటి తర్వాత అతడు నన్నే ఎదురు ప్రశ్నించాడు. "అంకుల్! శంకర్ చెడ్డవాడని మీరు ఎలా నిర్ణయించారు? అతడితో స్నేహం చేస్తే నేను పాడవుతానని ఎందుకనుకుంటున్నారు?"

నాకు కొద్దిగా కోపమొచ్చింది. కానీ తమాయించుకున్నాను. "ఒక ఆడపిల్ల జీవితాన్ని నిర్దాక్షిణ్యంగా నాశనం చేసిన వాడు చెడ్డవాడు కాదా?"

"మనిషిని మరో కోణంలో చూడగలగడం చాలా గొప్ప విషయం అంకుల్!"

"ఏమిటా రెండో కోణం?"

"అంకుల్! మనిషికి ఈ ప్రపంచంలోని మానవ సంబంధాల మీద నమ్మకం చచ్చిపోతుంటే, అనుబంధాలూ-ఆప్యాయతలూ ఇంకా మిగిలే ఉన్నాయని వచ్చిన వ్యక్తి - అదంతా ట్రాష్ అని మళ్లీ అతడిని మునుపటి అపనమ్మకాన్నే పెంచుకోమని వెళ్ళిపోతే తట్టుకోవడం కష్టం. ఒకసారి మోసపోయిన వ్యక్తి రెండోసారి కూడా మోసపోతే అతడికి కసి లాంటిది కలగడం సహజం"

"నువ్వనేదేమిటో నాకర్థంగావడంలేదు"

"రమ్య శంకర్ వెంటపడింది. నీవే నా ప్రాణం నీవే నా జీవితం' అంది. అప్పటి

వరకూ ప్రేమ ఒక ట్రాష్ అభిమానం అనురాగం అంతా ఒక బూటకం అని నమ్మకం పెంచుకుంటున్న శంకర్‌లో కొత్త భావాలు చిగురించాయి. అయితే అంతలో ఆమెకు 'మంత్రి కొడుకు' దొరికేసరికి, పోలీసాఫీసర్ కొడుకుని వదిలేసింది...."

"అయితే మాత్రం ఆ అమ్మాయిని రేప్ చేసేయడమేనా?" నేను మరో ప్రశ్న కన్వీనియంట్‌గా వదిలేశానని నాకు అర్థమవుతూనే ఉంది. అది శంకర్‌లో 'ప్రేమ, అభిమానం, ఆప్యాయతల' పట్ల అలాంటి భావం ఎందుకు కలిగింది? అది అడగలేదు. నేనడిగిన ప్రశ్నకు మాత్రం రాజా జవాబు చెప్పాడు.

"అది చాలా తప్పు అంకుల్.చాలా ఘోరమయిన నేరం. అలాంటి నేరం చేసిన వాడిని ఉరి తీసినా తప్పులేదు. శంకర్ కూడా ఇదే అంటున్నాడు. 'తన నేరానికి తనను ఉరి తీసేసి ఉంటే ఎంత బాగుణ్ణో కదా' అంటాడు. కేస్ నుండి తప్పించినందుకు అతడికి తండ్రి మీద చాలా కోపంగా ఉంది".

నేను కొద్దిగా కన్‌ఫ్యూజ్ అయ్యాను. శంకర్ కేరెక్టర్ ఇంటరెస్టింగ్‌గా అనిపించింది. అయితే అర్థం కావడం లేదు.

"అసలేం జరిగిందో చెప్పు" అడిగాను.

"ఒకనాటి ఫస్ట్‌క్లాస్ స్టూడెంట్ బుద్ధిమంతుడనిపించుకున్న శంకర్, అలా రేపిస్ట్‌గా ఎందుకు మారిపోయాడో తెలుసుకోవాలనుకుంటున్నారా అంకుల్?"

నిలువునా తలాడించాను.

అతడు కొద్దిక్షణాల తర్వాత పెదవి విప్పాడు "వినండి అంకుల్! మీరు పత్రికా సంపాదకులు కదా, ఈ విషయం గురించి కాస్త లోతుగానే ఆలోచించగలరనుకుంటాను. ఒక తరం చేసే తప్పు – మరో తరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకోండి అంకుల్....." అతడి కంఠం మంద్రస్థాయిలో పలకసాగింది.

"......అంకుల్! శంకర్ నాకు కాలేజీలో పరిచయం. అతడు ఫస్ట్‌క్లాస్ స్టూడెంట్ ప్లస్ చాలా సున్నితమైన మనస్తత్వం కలవాడని తెలిసి నేను అతడితో స్నేహం చేశాను.నేను వారింటికి వెడుతూ ఉండేవాడిని కూడా. అక్కడే నేను గమనించాను. కాలేజీలో శంకర్‌కి నేను స్నేహితుడిని, మరి ఇంట్లో అతడి తాతయ్యే అతడికి స్నేహితుడు. నేనూ, మా తాతయ్యా ఉన్నట్టే శంకర్‌కి తన తాతయ్యతో చక్కని అనుబంధం ఉండేంది. అంకుల్ ఎప్పుడూ డ్యూటీలో బిజీ! ఆంటీ మహిళా మండలుల్లో తీరికలేని పనిలో మునిగి ఉండేది. అమ్మానాన్నల ఆప్యాయత కరువయిన శంకర్‌కి ఆ తాతయ్యే తోడు....ఆ తాతయ్య కథలు చెప్పేవాడు, తప్పుచేస్తే మందలించేవాడు...అంకుల్! మీకు తెలుసో లేదో ఒక కుర్రాడు తన తండ్రితో ఆడుకోలేడు. తల్లితో మనసులో మాట చెప్పుకోలేడు. మాలాంటి కుర్రాళ్లకి అమ్మానాన్నల దగ్గరలేని చనువు తాతయ్య, బామ్మల దగ్గరుంటుంది.వృద్యాప్యం వచ్చిన మనిషి చిన్నపిల్లాడవుతాడు. చిన్న

పిల్లలలో కలిసిపోతాడు. ఆ ఇంట్లోని పిల్లలకు మంచి స్నేహితుడవుతాడు....మంచి స్నేహితుడిని తన తల్లిదండ్రులు స్వార్థం మితిమీరి ఆ కుర్రాడి నుండి, దూరం చేస్తే....ఏమవుతుందో తెలుసా అంకుల్?....ఆ కుర్రాడి ప్రపంచం ఒంటరిదవుతుంది"

"శంకర్ తాతయ్య ఏమయిపోయాడు?" అప్పటికే నేను టేబుల్ మీదకు ఒరిగి పోయి ఉన్నాను. నిజంగా....నిజంగానే శంకర్ కథ నేను ఊహించని మలుపు తిరుగుతున్నట్టని పించింది.

"ముసలాడు ఇంట్లో ఎందుకని ఆంటీ పోరు పెట్టడంతో, అంకుల్ ఆయన్ను హోమ్ ఫర్ ఏజ్డ్‌లో చేర్పించారు...."

ఎవరో కొరడా తీసుకుని నన్ను ఛెళ్లున కొట్టినట్టపించింది.

నా ఫీలింగ్స్ పట్టించుకోకుండానే రాజారెడ్డి చెప్పుకుంటూపోతున్నాడు. "....తాతయ్య దూరమయ్యాక శంకర్ నాతో ఎన్నోసార్లు వైరాగ్యంగా మాట్లాడాడు. 'రాజా! మా తాతయ్య డాడీని ఎంతో కష్టపడి చదివించాడట. కష్టపడి పెంచిన తండ్రిని కన్నకొడుకు స్వార్థంతో దూరం చేయడం చూస్తుంటే నాకీ మానవ సంబంధాల మీదే నమ్మకం పోతోంది! ఎవరు మనవాళ్ళు...ఎవరు పరాయివాళ్ళు....ఈ అనుబంధాలన్నీ బూటకం కదూ?.... అనేవాడు. ఆ ముసలాయన అక్కడే చనిపోయాక శంకర్ పూర్తిగా మారిపోయాడు. కన్నవాళ్ళని కన్నబిడ్డలే చూడని ఆ తరం మనుష్యులను చూస్తుంటే, ఈ తరంలోని శంకర్‌కి ఇన్‌సెక్యూరిటీ ఫీలింగ్ మాత్రమే కాదు....ఒక రకమయిన పర్వర్షన్ మొదలయింది. ఎవర్నీ నమ్మలేని స్థితి...ఆ స్థితిలో 'నన్ను నమ్మ' అంటూ రమ్య రావడం, మరోసారి మోసగించవబడటం అతడ్ని క్రిమినల్‌గా మార్చింది. అతడు క్రిమినలే కావచ్చుగానీ అంకుల్! నాకు మాత్రం అతడిలో ఇప్పటికీ ఆ పాత శంకరే కనిపిస్తాడు...." నేను కొద్ది క్షణాలు మౌనంగా ఉండిపోవడంతో "...నేను వెళ్లొచ్చా అంకుల్!" పైకి లేచాడు రాజారెడ్డి.

నేను నిశ్శబ్దంగా తలాడించాను. అదే సమయంలో నా ముఖంలోని ఫీలింగ్స్ అతడు చూడకుండా జాగ్రత్తపడ్డాను. రాజారెడ్డి వెళ్లిపోయి పదినిముషాల తర్వాత ఒక నిశ్చయానికి వచ్చినట్టు కుర్చీలో నుండి పైకి లేచాను. కారెక్కాక వీరాస్వామికి చెప్పాను "ముషీరాబాద్‌లోని హోమ్ ఫర్ ఏజ్డ్‌కి పోనివ్వు"

పావుగంట తర్వాత కారు ఆ చోట ఆగింది. కో-ఇన్సిడెన్సేమో తెలియదు. జైలు ప్రక్కనే ఉందా 'హోమ్ ఫర్ ఏజ్డ్! నేరాలు చేసిన వారు ఆ జైల్లో ఉంటే, బిడ్డల్ని కనడం అనే పాపం చేసినవారు ఈ చోట ఉంటారు.

ఆ గేటు దాటి లోపలికెళుతూ నేననుకున్నాను. 'రమేష్ మరో శంకర్ కావడం నేను భరించలేను. వాడి మంచి స్నేహితుడ్ని వాడి కిచ్చేస్తాను. నా శ్రీమతి ఎదిరించినా సరే, మా నాన్నను నేను తీసుకెళ్ళిపోతాను!

# శత్రువు

"రేయ్ శీనూ! కమాన్ యార్.. ఒక పెగ్ తీసుకో...తాగితేనే చెడిపోతారని అనుకో వద్దు. డ్రింక్ అనేది పూర్తిగా రిలాక్సేషన్ కోసం... అంతే"

"సారీ రామం"

"నలుగురు తాగుతూ ఒకరు తాగకపోతే ఏదోలా ఉంటుంది.ప్లీజ్...కంపెనీ కోస మైనా ఒక సిప్ వేయరా"

"వద్దు వేణు"

అజయ్ చెప్పాడు "రేయ్! వాడు నాకు మందు వద్దో అంటుంటే,తాగమని ఎందుకు బలవంతం చేస్తారు? మనం నలుగురం చెడిపోయాం.దానికి మనం బాధపడటం లేదు. కాని మన మధ్య ఉన్న ఒకే ఒక మంచివాడు.వాడిని చెడిపొమ్మని బలవంతం చేయడం వద్దురా!వాడొక్కడ్నయినా మంచివాడిగా బతకనిద్దాం"

"మంచివాడిగా బతకడం అంటే, ఏదీ అనుభవించకుండానే చనిపోవడం కదూ?" అడిగాడు చిరంజీవి.

అజయ్ కాసేపు ఆలోచించుకుని "కావచ్చు" జవాబిచ్చాడు.

"అలా అయితే నాకా మంచితనం వద్దుగాక వద్దు ఇలా లగ్జరీగా బతుకుతూ ఆనందంగా కాలం గడపడమే నాకు కావలసింది.అందుకు నన్ను చెడ్డవాడన్నా నాకు ఏమీ బాధలేదు. కారుల్లో తిరగడం, మందు తాగడం, జల్సాగా ఖుషీగా బతకడమే కావలసింది..."

చిరంజీవికి రక్తచందనం దొరుకుతుంది.కూలీలను పెట్టి కొట్టించడమో లేదా కొనుగోలు చేయడమో చేసి దాన్ని మద్రాసు చేరిస్తే పదివేల పెట్టుబడికి ముప్పయ్‌వేలు లాభం వస్తుంది.రక్తచందనం కొనుగోలు ప్రాంతంలో రూపాయలు. అదే మద్రాసులో వేల రూపాయలు.ఢిల్లీలో దాని ఖరీదు లక్షలు.

మద్రాసుకు పరిసర ఆంధ్రా జిల్లాలలోని చదువుకున్న యువకులు ఆ బిజినెస్ చేస్తున్నారు.వారిలో లాయర్లు, గ్రాడ్యుయేట్లు ఉండడం గమనించదగ్గ విషయం.

ఆ గదిలో ఐదుగురున్నారు. వారంతా క్లాస్‌మేట్స్..చదువుకునేప్పుడు అంతా ఆదర్శాలు మాట్లాడినవారే. కాని 'బతకడం' అనే సమస్య వచ్చేసరికి అందరూ డైవర్ట్ అయ్యారు.

రామం ఓ ఫైనాన్స్ కంపెనీ పెట్టాడు. వెయ్యిమంది సభ్యుల దగ్గర మనిషికో వందరూపాయలు పన్నెండునెలలపాటు వసూలు చేసి, ఆ డబ్బుతో బిజినెస్ రొటేషన్ చేస్తూ, మూడు రూపాయల వడ్డీకి ఫైనాన్స్ చేస్తారు. డబ్బు కట్టిన వారికి అయిదేళ్ళ తర్వాత పన్నెండు వందలకు రెండువేలనాలుగువందలు ఇస్తారు. ఈమధ్య సభ్యులకు బహుమతులు అవీ ఇవీ అంటారు. కాని ఫైనాన్స్ కంపెనీలు డబ్బు కట్టిన వారికి ఆ ప్రయిజ్‌లు ఇచ్చిన దాఖలాలు మనకి ఎక్కడా కనిపించవు. అంతకన్నా ఘోరం డబ్బు కట్టిన వాళ్ళలో అయిదేళ్ళ తర్వాత రెట్టింపు డబ్బు అందుకునేవారు సగం! జనాలకు ఈ విషయాలన్నీ తెలుసు. కాని మొహమాటానికి లేక మరో రకంగా వ్యక్తి ఉపయోగపడతాడన్న స్వార్థమోగానీ ఫైనాన్స్ కంపెనీలో సభ్యులుగా చేరుతారు.

రామం ఫైనాన్స్ పెట్టి ఓ రెండు లక్షలు 'తొక్కేసాడు'.

వేణు దగ్గర డబ్బులుంటాయి. కారుల్లో తిరుగుతుంటాడు. జల్సాగా ఖర్చు పెడుతుంటాడు. ఎప్పుడో మాటల మధ్య అజయ్ "వేణూ! నువ్వు ఏ పనీ చేయవుకదా! నీకింతింత డబ్బు ఎక్కడి నుండి వస్తుందిరా?" అంటే అతడు చెప్పుకొచ్చాడు.

"అదే రాజకీయంలోని గొప్పతనం. మనం ఏ పనీ చేయక్కర్లేదు. పనిచేసే వాడికన్నా ఎక్కువ సంపాదించుకోవచ్చు. ఎలాగంటే..నేను మొన్న పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ ఎస్.ఇ.ని కలుసుకున్నాను. అతగాడికి రాజకీయ నాయకులంటే కాస్త భయం. నేను అతగాడి మీద ఏదయినా అవినీతి బురద చల్లుతూ పేపర్ స్టేట్‌మెంట్స్ ఇస్తాననుకున్నాడేమో! నేను కలసి నాకో నామినేషన్ వర్క్ కావాలి అని అడిగితే, 'అలాగే మరో పదిరోజుల తర్వాత రావోయ్' అన్నాడు. పదిరోజుల తర్వాత కలిస్తే.. లక్ష రూపాయల వర్క్ నా చేతిలో పెట్టాడు. అది ఓ కెనాల్‌కి పూడిక తీయడం. అక్కడ మట్టి మనం తీసినా, తీయకపోయినా పట్టించుకునేవాడు లేడు. బాగా అయితే పాతికవేలు ఖర్చు. మిగులెంత చెప్పు? అదీ పొలిటికల్ లీడర్ పవర్!... ఇదిగో ఇప్పుడే ఓ మైనింగ్ ఆఫీస్‌కెళ్ళి వస్తున్నాను. మెటల్ క్వారీ కావాలని అడిగాను. అది ఎలాగూ ఇస్తారు. మనం చేయకపోయినా ఎవరికయినా సబ్‌లీజ్‌కి ఇచ్చేస్తే ఏటా ఓ పదివేలు ఇస్తుంటారు"

వింటున్న శ్రీనివాస్ మనసులోనే దేవుణ్ని ప్రార్థించాడు. 'రాజకీయం నుండి ఈ దేశాన్ని కాపాడు ప్రభూ' అని!

అజయ్ అదేదో 'భయంలేని' ఇన్సూరెన్స్ కంపెనీ ఆట. అందులో ఇన్‌స్పెక్టర్!

ఇన్సూరెన్స్ కట్టించేవారి బతుకులు చాలా ఘోరంగా ఉంటాయి. వీళ్ళని చూస్తే జనాలకు భయం. వీళ్ళు పట్టుకుంటే వదలరు. 'ఒక్క పాలసీ తీసుకోండి' అంటూ చంపుతారు. గంటల తరబడి అవతలివారిని ఇబ్బంది పెడుతూ మాట్లాడుతారు. వీరిని చూస్తే జనం పక్కకు తప్పుకుంటారు. అయినా వెతికి వీరు పట్టుకుంటారు. పరిచయస్తులను ఇబ్బంది పెట్టి

తమ పబ్బం గడుపుకోవడమే ఈ ఇన్సూరెన్స్.

పాలసీలలో కమీషన్ వస్తుంది. పైగా పాలసీదారుల డబ్బు రొటేషన్ చేస్తూ సైడ్ బిజినెస్ చేసుకోవచ్చు. ఇంకా జనాల డబ్బు నొక్కేసే అవకాశాలు కూడా కొన్ని ఉన్నాయి.

అజయ్ ఇన్సూరెన్స్ ఇన్‌స్పెక్టర్‌గా బాగానే సంపాదిస్తున్నాడు.

ఏమీ చేయనిది శ్రీనివాస్ ఒక్కడే!

మిత్రులు నలుగురూ అతడిని తమ బిజినెస్‌లో భాగం కలవమంటారు. కాని అతడికే మనసు అంగీకరించటం లేదు.

అతడికి తల్లి చిన్నప్పుడు కొన్ని నీతిపాఠాలు నేర్పింది. 'తప్పు చేయాలంటే మనసులోకి ఇంజెక్ట్ అయి ఉన్న నీతి ఎదురు తిరుగుతుంది.'

నలుగురూ గ్లాసుల్లోని విస్కీ చప్పరిస్తూ చికెన్ ముక్కలు-చిప్స్ నములుతున్నారు. అందరికీ కైపు కొద్ది కొద్దిగా ఎక్కుతోంది.

రామం పలికాడు."రేయ్ వేణూ!గాంధీనగర్‌లో మంచి అమ్మాయిలు దొరుకుతార ట నిజమేనా?"

"ఫ్యామిలీ టైప్ గురూ! లింకులు పట్టుకుంటే తెచ్చుకోవచ్చు."

"నీకిప్పుడు అమ్మాయికావాలట్రా?" ప్రశ్నించాడు చిరంజీవి.

"ఇప్పుడంటే.. ఇప్పుడే కాదనుకో! రేపెప్పుడయినా..!.."నసిగాడు.

"నీకు ఎప్పుడు మనసుపోతే అప్పుడు నాతో చెప్పు.నాకు తెలిసిన బ్రోకర్ ఒకడు న్నాడు. ఆరెంజ్ చేస్తాను"

పాతికేళ్ళ లోపువారు మందు ముందు కూర్చుంటే దొర్లే సంభాషణ-అమ్మాయి లు,అల్లర్లు,ప్రేమ కబుర్లు! అదే ముప్పయ్యేళ్ళుదాటినవాళ్ళు మందు తాగుతూ మాట్లా డుకునేది-'డబ్బు' గురించి!

ఒక ఫుల్ బాటిల్ ఖాళీ అయింది.

ఐదుగురూ పైకి లేచారు. గదిలోంచి బయటకు నడిచారు.

అజయ్ స్కూటర్ స్టార్ట్ చేశాడు."రేయ్ నన్ను మా ఇంటి దగ్గర డ్రాప్ చెయ్యి" అని వెనుక కూర్చున్నాడు వేణు.

రామం మత్తుగా తూలుతుంటే చిరంజీవి శ్రీనివాస్‌తో చెప్పాడు "శ్రీను! వాడు దారిలోనే బండి పడేసేట్టున్నాడు.వాడ్ని కాస్త ఇంటి దగ్గర దించలేవూ?"

చిరంజీవి గదిలో వారంలో నాలుగు రోజులు పార్టీ జరుగుతూనే ఉంటుంది. నాలుగు రోజులలో రెండురోజులు రామం వళ్ళు తెలియకుండా తాగుతాడు. అతడలా తాగితే శ్రీనివాస్‌కి ఇది తప్పనిసరి!

శ్రీనివాస్ బైక్ స్టార్ట్ చేసాడు. నలుగురూ చిరంజీవికి గుడ్‌నైట్ చెప్పారు. స్కూటర్,

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Varasatvam

* * *